


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

17 సోమవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## దామరచర్ల మాజీ వైస్ ఎంపీపీ సైదిరెడ్డిని పరామర్శించిన మండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి



**నలగొండ ఆగస్టు 16( సత్యనిష్ట):** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది, ప్రస్తుతం దామరచర్ల మండల కేంద్రంలోని తన స్వగృహంలో కోలుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎండి యూసుఫ్, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హతి రామ్ నాయక్ , కుందూరు వీర కోటిరెడ్డి, సోము సైదిరెడ్డి, ఆర్ సైదులు, కొండారపు బ్రదర్స్, రామ్ రెడ్డి ,రామ్ రెడ్డి, బాల సత్యనారాయణ, అన్విరెడ్డి, లావూరి శ్రీను, కందుల నాగిరెడ్డి, పర్శానాయక్, మలావత్ రవీందర్, వినోద్ నాయక్, రఫీ బాయ్, నాయుడు, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం రోజే మహిళ ఆత్మహత్యాయత్నం బాధాకరం

- **ఆసుపత్రిలో బాధితురాలికి పరామర్శ**
- **మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**
- **కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ – ఆగస్టు 16 (సత్య నిష్ఠ)** మున్సిపాలిటీలో అనేక ఏళ్లుగా పని చేస్తున్న పారిశుధ్య కార్మికు రాలు పులి రత్తమ్మ, ఆమె కూతురు జ్యోతిల సమస్యలను పరిష్కరించడం లో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మున్సిపల్ కార్యాలయం ఎదుట పెట్రోల్ పోసుకొని రత్తమ్మ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకర మన్నారు. శనివారం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రత్తమ్మను ఆయన పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.?ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సంవత్సరాల తరబడి విధుల్లో ఉన్న కార్మికుల సర్వీస్ రికార్డులను పక్కన బెట్టి, జీతాలు ఇవ్వకుండా వేధింపు లకు గురి చేయడం వల్లే ప్రాణాలకు తెగించే పరిస్థితి వచ్చిందన్నారు. 14 ఏళ్లుగా సేవలు అందిస్తున్న కూతురు జ్యోతికి కూడా న్యాయం జరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం చేస్తున్న మున్సిపల్ యంత్రంగం, నిరుపేద కార్మికుల పొట్ట కొట్టడం తగదన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, రత్తమ్మ కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, గట్ల కోటేశ్వరరావు, సంపేట ఉపేందర్, బత్తుల ఉపేందర్, సోమపొంగు రాజు, మాదాల ఉపేందర్, చీమ శ్రీను, చలిగంటి లక్ష్మణ్, నేలవెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల వేడుకలు






**సూర్యాపేట (సత్యనిష్ట జిల్లా ప్రతినిధి గౌస్):** సూర్యాపేట పట్టణంలోని స్నేహ నగర్ కాలనీ 14వ వార్డులో బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, అలంకరించిన బోనాలతో పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక మరియు పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, చిన్నారులు, కాలనీ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ గాలి సాయికిరణ్, కాలనీ అధ్యక్షులు పుప్పాల వీరన్న, లాలయ్య, రవి, గుణగంటి నరసింహా రావు, యాదగిరి, సతీష్ తదితరులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.అమ్మవారి ఆశీస్సులతో స్నేహ నగర్ కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# నవంబర్ నెలలో ఖాళీ కానున్న గవర్నర్ కోట మూడు ఎమ్మెల్సీలు

- **ఎమ్మెల్సీ స్థానాల్లో ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలి**
- **సీఎం రేవంత్ రెడ్డి కి లేఖ రాసిన బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**




**హైదరాబాద్ –ఆగస్టు 16( సత్య నిష్ఠ):** సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటకు కట్టుబడి ఉండాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా త్వరలో నవంబర్ 14న ఖాళీ అవుతున్న గవర్నర్ కోట మూడు ఎమ్మెల్సీల్లో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ఇద్దరికి అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.గతంలో ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీసీలకు డబ్బులు లేవనే సాకుతో బీఫాంలు నిరాకరించారని ఇప్పుడు మీ చేతిలో ఉన్న ఎలాంటి డబ్బులు ఖర్చు కానీ గవర్నర్ కూడా ఎమ్మెల్సీలు నవంబర్ 14న గోరేటి వెంకన్న,బసవరాజు సార య్య, బొగ్గరపు దయానంద్ ఈ ము గ్గురు పదవీకాలం మరో మూడు నెల ల్లో ముగుస్తుందని నిజంగా కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఖాళీ అయ్యే ఆ స్థానాల్లో ఇద్దరు బీసీల కు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# అవసరం ఉన్నవారికి అన్నం అందించుదాం - వృధా చేయొద్దు

**ఫాతిమా ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ ఆహార బృందం**



**మిర్యాలగూడ–ఆగస్టు 16 (సత్యనిష్ట)**

ఆదివారం మిర్యాలగూడ శాంతినగర్‌లో జరిగిన గృహప్రవేశంలో భోజనం మిగిలింది. గృహస్తులు దాన్ని వృధా చేయకుండా ఫాతిమా ఎన్విరాన్మెంటల్ డెవలప్మెంట్ సొసైటీ వ్యవస్థాపకు అధ్యక్షులు మహమ్మద్ పర్వేజ్ కి ఫోన్ చేశారు. వెంటనే మా సంస్థ సభ్యులు రహమత్ మరియు తనాజ్ గారు శాంతినగర్ వెళ్లి మిగిలిన ఆహారాన్ని సేకరించి దుర్గానగర్ లో అవసరం ఉన్నవారికి ఇవ్వడం జరిగింది. సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. గుర్తుంచుకోండి ఒక గృహప్రవేశం అంటే ఒక కుటుంబం జీవితకాలం పొదుపు చేసి, సంవత్సరాల పాటు వాయిదాలు కట్టి కట్టుకునే ఇల్లు. ఆ ఇంట్లో పెట్టే భోజనం వెనుక రైతు యొక్క శ్రమ, వండిన వారి ప్రేమ ఉంటుంది. భోజనం మిగిలితే వృధా చేయకండి. సంస్థకు తెలియజేయండి.

## ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకే ఫీజు రీయంబర్స్మెంట్ ఇస్తామంటే యెలా?


- గతంలో వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థుల పరిస్థితి ఏమిటి ?
- సీఎం రేవంత్ రెడ్డి బడుగుల పక్షమే అంటూ వారికి అన్యాయం చేస్తున్నారు
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**నల్లగొండ /హైదరాబాద్ –ఆగస్టు 16( సత్య నిష్ఠ):** ఈ విద్యా సంవత్సరం ఎవరు అడగకముందే ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత పెండింగ్ బకాయిల విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు. పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల చేయకుంటే కాలేజీ యాజ మాన్య విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దీనితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో చదివిన విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వకుంటే ఆ విద్యార్థుల పరిస్థితి ఏంటి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి పట్టు వీడి ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గొడుగు మహేష్ యాదవ్ కొప్పుల చందు ఉన్నారు.

## బీ.సీ. రాయ్ ట్రోఫీ ఫుట్బాల్ జట్టు సెలక్షన్ ట్రయల్స్ కు ముగ్గురు క్రీడాకారులు

- ప్రతిభావంతమైన క్రీడాకారులకు చేయూత
- ఉమ్మడి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్
- ప్రధాన కార్యదర్శి గిరిబాబు



**నల్లగొండ --ఆగస్టు 16 (సత్యానిష్ఠ )**

తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర జట్టు సెలక్షన్ ట్రయల్స్ కు ఉమ్మడి నల్గొండ జిల్లా చెందిన జి.శివమణి, బి.దత్తు, ఎన్.చరణ్ తేజ్ లను పంపించామని బొమ్మపాల గిరిబాబు తెలిపారు.భారతదేశంలోనే ఫుట్బాల్ క్రీడలో ఎంతో ప్రతిష్టాత్మకమైన బీ.సీ. రాయ్ ట్రోఫీ ఛాంపియన్షిప్ కొరకు ఈ సెలక్షన్ ట్రయల్స్ ను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బొమ్మపాల గిరిబాబు మాట్లాడు తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రతిభావంతమైన ఫుట్బాల్ క్రీడాకా రులను గుర్తిస్తూ, వారికి చేయూతనిచ్చి జాతీయస్థాయి క్రీడాకారుల గా తయారు చేయడానికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు.

# అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

- చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం
- జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ



**కోదాడ – ఆగస్టు 16 (సత్యన్నిష్ఠ)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు దీనికి సంబంధించిన కరపత్రాలను ఈరోజు కోదాడ టౌన్ హుజూర్నగర్ రోడ్డులో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం సెంటర్లో ఎంఆర్పిఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 25న (ఈ నెల) మధ్యాహ్నం ఒంటి గంటకు వర్తక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగ లు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు తరలి రావాలని పిలుపునిచ్చారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమా నికి సంబంధించిన హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబా లకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించా లని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ కు అమ్ముకునే హక్కు కల్పిస్తామని ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీల డిక్లరేషన్ లో హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి. భూమి లేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థు లకు మెరుగైన విద్యా సౌకర్యా లు, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలం లో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం తో పాటు దళితుల సమస్యలను పరిష్క రించాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని చింత బాబు హెచ్చ రించారు. బహిరంగ సభ ను విజయ వంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి, కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, ఎమ్మెస్ఎఫ్ నాయకులు పిడమర్తి బాబురావు, ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, డేగ బుడగ జంగాల అధ్యక్షులు ముత్తయ్య, రాజేష్ , వంశీ, ప్రతాప్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# డల్లాస్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్‌లో... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**నల్లగొండ --ఆగస్టు 16 (సత్య నిష్ఠ )**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు, భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డల్లాస్‌లో ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని, అమెరికాలోని భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగించా రు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “భారతదేశం ఇక కేవలం ప్రాచీన వారసత్వానికి నిలయంగా మాత్రమే కాకుండా, సాంకేతికత, ఆర్థిక స్థిరత్వం, ఆవిష్కరణల్లో ప్రపంచ శక్తిగా ఎదిగింది” అని అన్నారు. డిజిటల్ పరివర్తనలో ముందంజ వేయడం నుంచి అంతరిక్ష పరిశోధనలో కొత్త శిఖరాలను అధిరోహించడం వరకు, 21వ శతాబ్దాన్ని తీర్చిదిద్దడంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న భారతీయులు దేశానికి గర్వకారణమని, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి నిజమైన బ్రాండ్



అంబాసిడర్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. “మీరు విదేశాల్లో ప్రతి పండుగను జరుపుకునే విధానం, మీ పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను అందించే తీరు, మీరు నడిపిస్తున్న ప్రతి వ్యాపార ప్రయాణం ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్ఫూర్తిని సజీవంగా ఉంచుతున్నారు. మీ విజయం భారతదేశ గర్వం” అని ఎంపీ అన్నారు. అమెరికాలో భారతీయ సమాజం ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. భారతదేశంతో తమ బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్న ప్రవాస భారతీయుల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు.డి.సి. మంజునాథ్, భారత కాన్సుల్ జనరల్, మాట్ షాహీన్, టెక్సాస్ స్టేట్ ప్రతినిధి మార్క్ హిల్, ఫ్రిస్కో మేయర్, అమీర్ ఒమర్ రిచర్డ్సన్ మేయర్, జిమ్ రాస్ ఆర్లింగ్టన్ మేయర్ ఆంద్రూ సోమర్‌మన్, డల్లాస్ కౌంటీ కమిషనర్, డిస్ట్రిక్ట్--2 ఈ సందర్భంగా డల్లాస్‌లోని భారతీయ సమాజానికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

# శివన్నగూడెం ప్రాజెక్ట్ పూర్తికి గడువు ప్రకటించాలి

- దశాబ్దం గడిచిన పురోగతి లేదు
- సాగునీటిపై ప్రభుత్వం మాటలకు చేతలకు పొంతనలేదు
- రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలి
- పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సీపీఎం చలో హైదరాబాద్
- ఆగష్టు 29, 30 భువనగిరి నుండి హైదరాబాద్ కు పాదయాత్ర
- ఆగష్టు 31న ఇందిరా పార్క్ ముందు మహా ధర్నా



సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్

**నల్లగొండ /భువనగిరి --ఆగస్టు 16 (సత్య నిష్ఠ )** డిండి ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా శివన్నగూడెం ప్రాజెక్టు లోకి నీరు తెచ్చి కరువు పీడిత ప్రాంతమైన మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగు నీరు అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఆదివారం సీపీఎం నారాయణపురం మండల కమిటీ ఆధ్వర్యంలో శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని రైతాంగానికి సాగునీరు అందించాలని కోరుతూ శివన్నగూడెం ప్రాజెక్టును చేయడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ మునుగోడు అంతానికి సాగు, తాగునీరు కోసం 2015లో గత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారని తెలిపారు. 11 సంవత్సరాలు గడిచిన నేటికి ప్రాజెక్టు పూర్తి కాలేదని పనులు నత్తనడక నడుస్తున్నాయని విమర్శించారు. ఎలాంటి నీటి ఆధారం లేని ఈ ప్రాంతానికి శివన్నగూడెం ప్రాజెక్ట్ ఎంతో కీలకమైనది అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ నుండి లిఫ్ట్ ద్వారా రాచకొండ ప్రాంతానికి నీరు తీసుకరావడం ద్వారా మాత్రమే నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లోని గ్రామాలకు నీరందుతుందని తెలిపారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయకుండా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను మరియు కాలువలను, నల్లగొండ జిల్లాలో ఉన్న శివన్నగూడెం ప్రాజెక్టును తక్షణం పూర్తి చేయాలని, నిధులు విడుదల చేయాలని కోరుతూ ఈనెల 29, 30 భువనగిరి అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాదు ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి 31వ తేదీన వేలాది మందితో మహాధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాలో రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి, బూరుగు కృష్ణారెడ్డి, జల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు యండి పాషా, మండల నాయకులు రాచకొండ కృష్ణ, కొమ్ము మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు 26 వేల వేతనాన్ని వెంటనే అమలు చేయాలి

- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- లేదంటే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతాం
- యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్




**నల్లగొండ -ఆగస్టు 16( సత్యనిష్ఠ):** గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 26వేల కనీస వేతనాన్ని వెంటనే అమలు చేయాలని మల్టీపర్ప విధానాన్ని రద్దు చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతారని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్ లో పి సర్వయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, మంచినీళ్ల సరఫరా వీధిలైట్ల నిర్వహణ చేస్తూ ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల అమల్లో కీలక భూమిక పోషిస్తున్నా కనీస వేతనాలు లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని ఆరోగ్య ప్రమాద బీమా కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రెండున్నర సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పోరాడుతుంటే టెంట్ల దగ్గరికి వచ్చి మద్దతిచ్చి పోరాడండి అని ధైర్యం చెప్పిన నేతలే నేడు ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నారని అయినా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు. జిల్లాలో తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. హామీల అమలు కోసం ఈనెల 18,19 తేదీల్లో మండల ఎంపీడీవో ఆఫీస్ ల ముందు దీక్షలు, 24,25 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ ముందు దీక్షలు అప్పటికి ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల యాదయ్య, లింగయ్య,జానయ్య, లింగస్వామి, రమేష్, యాదయ్య, బాలమ్మ, మల్లేష్, వెంకన్న, ఆంజనేయులు, అరుణ, నరసింహ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం.. వరి సాగుకు స్వస్తి పలకాలి




- నాగార్జునసాగర్‌పై ఆధారపడి కొత్తగా వరి నాట్లు వేయొద్దు
- పప్పు, నూనెగింజలు, చిరుధాన్యాల వైపు రైతులు మళ్లాలి
- వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ. అల్దాస్ జానయ్య సూచన

**నల్లగొండ -ఆగస్టు 16( సత్యనిష్ఠ):** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో వరి సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించి పప్పు దినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలు వంటి మెట్ట పంటల వైపు రైతులు మళ్లాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్దాస్ జానయ్యసూచించారు. ఆదివారం నాడు నల్లగొండలో వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలపై రైతు సంఘం సెమినార్ నిర్వహించడం జరిగింది. సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అల్దాస్ జానయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుల్లో నీటి లభ్యతపై ఆశలు పెట్టుకుని కొత్తగా వరి నాట్లు వేయడం సరికాదని స్పష్టం చేశారు. ఇప్పటికే నార్లు పోసిన రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. నల్లగొండ పట్టణంలోని డైనింగ్ హాల్‌లో ఆదివారం వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై నిర్వహించిన సెమినార్‌లో వీసీ మాట్లాడారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే ప్రస్తుతం సుమారు 10–12 శాతం వర్షపాతం లోటు నమోదైందని, ఎనిమిది జిల్లాల్లో లోటు మైనస్ 30 శాతం వరకు చేరిందని తెలిపారు.

**ఎల్‌నినో కొత్తేమీ కాదు**

గత 30 ఏళ్లలో సుమారు ఆరు ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొన్నామని, ఇది కొత్త పరిణామం కాదని వీసీ తెలిపారు. అయితే ఈసారి ఎల్‌నినో ప్రభావంతో సంభవించే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టడం శుభపరిణామమన్నారు. వర్షాలు తగ్గాయని రైతులు భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ఒక అవకాశంగా మలుచుకుని పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు.